క్లుప్తంగా

కలెక్టరేట్ ఎదుట ధర్నా

నాగర్‌కర్నూల్ రూరల్: కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చాలని బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు రాంచందర్ డిమాండ్ చేశారు. బీఎస్పీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టర్ కార్యాలయ ఏఓ చంద్రశేఖర్‌కు వినతిపత్రం సమర్పించారు. అసెంబ్లీ ఇన్‌చార్జ్ కొత్తపల్లి కుమార్, కల్యాణ్, బిసమొల్ల యోసెఫ్, పృథ్వీరాజ్, అంతటి నాగన్నలు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్వీ నాయకుల అరెస్టు

కొల్లాపూర్: గ్రూప్–1 పరీక్షలపై బీఆర్‌ఎస్వీ చేపట్టిన ఆందోళనల నేపథ్యంలో ఆ సంఘం నాయకులు డి.శేఖర్, కలర్ మహేష్‌లను సోమవారం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కొల్లాపూర్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీఓ నెం.55 ప్రకారం గ్రూప్–1 పరీక్షలు మళ్లీ నిర్వహించాలని డిమాండ్ చేశారు. అక్రమ అరెస్ట్ చేయడం సరికాదన్నారు. విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని కోరారు.

ఎంఈఓ ఆకస్మిక తనిఖీ

కొల్లాపూర్ రూరల్: మండలంలోని ఎల్లూరు ప్రాథమిక పాఠశాలను సోమవారం ఎంఈఓ ఇమ్మానుయేలు ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యార్థుల విద్యా సామర్థ్యాలను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం వడ్డించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం ఉన్నత పాఠశాలను సందర్శించి మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రూ.2.20 లక్షల విరాళం

వెల్దండ: మండలంలోని కొట్రలో లక్ష్మీ చెన్నకేశవస్వామి దేవాలయ నిర్మాణానికి రూ.2.20 లక్షలు సోమవారం ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి ఉత్సవ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరు దైవభక్తితో మెలగాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రాములు, ఆలయ కమిటీ సభ్యులు అల్లాజీ, లక్ష్మయ్య, మల్లయ్య, బాలచెంద్రయ్య, మొగులయ్య, ఆంజనేయులు, చెన్నయ్య, కాశయ్య, జంగయ్య ఉన్నారు.

జిల్లా స్థాయి శిక్షణ శిబిరం ప్రారంభం

ఉప్పునుంతల: మండలంలోని వెల్టూరు జెడ్పీ హెచ్‌ఎస్ ఆవరణలో ఇటీవల నిర్వహించిన 35వ సబ్ జూనియర్ జిల్లా స్థాయి బాలబాలికల కబడ్డీ పోటీలకు ఎంపిక చేసిన బాలబాలికలకు సోమవారం పాఠశాల ఆవరణలో శిక్షణ శిబిరం ప్రారంభించారు. ఆటలో పాటించాల్సిన మెలకువలు, అనుసరించాల్సిన పద్ధతుల ను ఉపాధ్యాయులు వివరించారు. హెచ్‌ఎంలు ఆంజనేయులు, రవిశేఖర్, వ్యాయామ ఉపాధ్యాయుడు రమేష్, ఉపాధ్యాయులు జ్యోతి, జంగయ్య, సురేందర్, రాజేందర్, పాల్గొన్నారు.

17న రక్తదాన శిబిరం

కల్వకుర్తి రూరల్: దేశ ప్రధాని నరేంద్ర మోదీ 75వ జన్మదిన సందర్భంగా ఈ నెల 17న కల్వకుర్తిలో మెగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్న బీజేవైఎం జిల్లా కార్యదర్శి నరేష్ చారి పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు బాబీ దేవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.బస్సు డిపో వద్ద జరిగే రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తం దానం చేయాలని కోరారు. కార్యక్రమంలో బాబీ దేవ్, నరేష్ గౌడ్, దుర్గాప్రసాద్, నరసింహ, అభిలాష్ రెడ్డి, చందు ముదిరాజ్, అంజన్ రెడ్డి, శివ, రాజశేఖర్, లక్ష్మీనరసింహ, చింటూ, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

అండగా ఉంటాం

కందనూలు: ఆర్టీసీ రిటైర్డు ఉద్యోగులకు అండగా ఉంటామని మార్కెట్ కమిటీ చైర్మన్ రమణారావు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం మొదటి సమావేశంలో నాగర్ కర్నూల్ జిల్లా రిటైర్డ్ ఉద్యోగుల సంఘం గౌరవాధ్యక్షుడిగా రమణరావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నాయకులు సత్తన్న, బసన్న, కొండయ్య, హుస్సేన్, నిరంజన్, యం. తిరుపతయ్య, ప్రభాకర్, జానకిరాములు పాల్గొన్నారు.

నిబంధనల మేరకు ఇళ్లు నిర్మించుకోవాలి

తిమ్మాజిపేట: ఇందిరమ్మ ఇళ్లు నిబంధనల మేరకు నిర్మించుకోవాలని ఎంపీడీఓ లక్ష్మీదేవి సూచించారు. మండలంలోని ఇప్పలపల్లిలో సోమవారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలతో పాటు మొక్కల పెంపకం కేంద్రాన్ని ఎంపీడీఓ పరిశీలించారు. జూనియర్ అసిస్టెంట్ యూసుఫ్, పంచాయతీ కార్యదర్శి ఉన్నారు.

పద్యాల పోటీలు

తాడూరు: మండలంలోని ఐతోలు ఉన్నత పాఠశాలలో సోమవారం మహాకవి గుర్రం జాషువా జయంతి సందర్భంగా క్లాస్‌మేట్ క్లబ్ ఆధ్వర్యంలో మండల స్థాయి పద్యాల పోటీలు నిర్వహించారు. జీహెచ్‌ఎంలు రమేష్, శేఖర్‌గౌడ్, అనురాధ, జాన్సి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎస్‌జీఎఫ్ క్రీడల నిర్వహణపై సమావేశం

తాడూరు: మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో సోమవారం ఎస్‌జీఎఫ్ క్రీడల నిర్వహణపై ఎంఈఓ శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. మండలంలోని అండర్ 17,అండర్14 బాలబాలికలకు ఈనెల 18న క్రీడల ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. హెచ్‌ఎం అనిల్ కుమార్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

పఠశాలల్లో పఠనోత్సవం

- నేటితో ముగియనున్న ప్రత్యేక కార్యక్రమం
- సృజనాత్మకత వెలికితీతకు శ్రీకారం


అచ్చంపేట బాలికల పాఠశాలలో పఠనోత్సవంలో పాల్గొన్న విద్యార్థినులు

అచ్చంపేట: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు తరగతి గదిలో పాఠాలు వినడమే కాకుండా ప్రత్యేకంగా ఇతర పుస్తకాలు చదివేలా విద్యాశాఖ ఈ నెల 1వ తేదీ నుంచి చర్యలు చేపట్టింది. ప్రాథమిక స్థాయి నుంచి పుస్తక పఠనం, భాషా పరిజ్ఞానం, భావవ్యక్తీకరణ, సృజనాత్మకత, చదవడంపై ఆసక్తి పెంపునకు కార్యాచరణ రూపొందించి ఆ దిశగా విద్యార్థులను చైతన్య చేసింది. పుస్తక పఠనాన్ని ప్రోత్సహించేలా గ్రంథాలయాలు ఏర్పాటు చేశారు. రూమ్ టు రీడ్ ఇండియా ట్రస్టు సహకారంతో రీడింగ్ కార్నర్ లైబ్రరీ కార్యక్రమం అమలు చేశారు. పిల్లలు ఎక్కువగా సెల్‌ఫోన్, టీవీలకు అతుక్కుపోయి పుస్తక పఠనానికి దూరమవుతున్న నేపథ్యంలో ప్రతీ రోజు కనీసం 30 నిమిషాల పాటు పుస్తకాలు చదివేలా ప్రోత్సహం కల్పించారు. ఈనెల1 నుంచి 16 వరకు బడుల్లో ప్రత్యేక కార్యక్రమంతో పఠనోత్సవం నిర్వహించారు. జిల్లాలో 848 ప్రభుత్వ పాఠశాలల్లో 82,945 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. పాఠశాల స్థాయిలో ఈచొరవ విద్యార్థుల మేథో సామర్థ్యాన్ని పెంచడంలో కీలకపాత్ర పోషిస్తుందని విద్యాశాఖ అధికారులు ఆశిస్తున్నారు.

ఆసక్తి పెరిగేలా..

ప్రతి విద్యార్థి చదవడం, రాయడం, కనీస పరిజ్ఞానం కలిగేలా పుస్తక పఠనంపై ఆసక్తి పెంచేందుకు దృష్టి సారించారు. విద్యార్థుల్లో విలువలు పెంచాలనే సంకల్పంతో ప్రత్యేక పుస్తకాలు పంపిణీ చేశారు. పాఠ్య పుస్తకాలతో పాటు నీతి కథలు పుస్తకాలు, వార్త పత్రికలు, మ్యాగజైన్లు, సైన్స్, సాహస గాథలు, స్వాతంత్ర్య సమరయోధుల జీవిత చరిత్ర, విజ్ఞానం పెంచె పుస్తకాలెన్నో అందుబాటులో ఉంచారు. ఉపాధ్యాయులతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల భాగస్వాములై విద్యార్థుల్లో పఠన నైపుణ్యాల పెంపునకు దోహదపడుతున్నారు.

ప్రయోజనాలెన్నో..

ప్రాథమిక పాఠశాల స్థాయిలోనే పిల్లలకు చదవడంపై ఆసక్తి పెరుగుతుంది. ఉన్నత పాఠశాలల్లో ఉపాధ్యాయులు విద్యార్థులు చదివేలా ప్రోత్సహిస్తున్నారు. కథలు, కవితలు, పద్యాలు ప్రచురణతో విద్యార్థులు ఆసక్తి చూపుతున్నారు. అవసరమైన పుస్తకాల సేకరణతో పాటు ఉపాధ్యాయులకు వాటి నిర్వహణపై శిక్షణ కూడా అందించారు. కొన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయులు సాహిత్యం వైపు ప్రోత్సహం అందిస్తున్నారు.

నేటితో ముగింపు..

పుస్తక పఠనోత్సవం మంగళవారం ముగియనుంది. రీడ్‌ఏథాన్‌లో భాగంగా ఉదయం11 గంటల నుంచి 11.30 గంటల వరకు చదివిస్తారు. సంబధిత ఫొటోలు గ్రూపుల్లో పోస్టు చేస్తూ కార్యశాలలు, మేళాలు నిర్వహించి ప్రోత్సహిస్తున్నారు. మైబుక్–మైస్టోరీ పోస్టర్ ప్రజెంటేషన్ ఇవ్వనున్నారు.

నిర్దిష్ట కార్యకలాపాలు ఇవే..

- పాఠశాల ప్రార్థన సమయంలో విద్యార్థులు చిన్న కథలు చెప్పడం ద్వారా వారిలో ఆసక్తిని రేకెత్తించారు.
- పాఠశాల, గ్రామ స్థాయిలో కథల రచన, వక్తృత్వ పోటీలు నిర్వహించి విద్యార్థులను పఠనంపై ఉత్సాహపరిచారు.
- ప్రతీ విద్యార్థి ఒక గ్రంథకర్త అనే భావనతో సమావేశాలు నిర్వహించారు.
- విద్యార్థులు పఠన కార్యకలాపాలను సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేపట్టారు.
- నాపుస్తకం–నాకథ ఇతివృత్తంతో విద్యార్థులతో పోస్టర్లు రూపొందించారు.

ఆసక్తి పెరిగింది..



పఠన కార్యక్రమం ప్రారంభమై 16 రోజులు అవుతోంది. దీంతో పఠనాసక్తి, సృజనాత్మకత పెంచేందుకు కృషి చేశాం. సమగ్ర శిక్షణ ప్రాజెక్టు ద్వారా కార్యక్రమం చేపట్టాం. విద్యార్థులకు ఎంతో మేలు చేకూరింది. ఇలాంటి కార్యక్రమం మరోసారి నిర్వహించే ఏర్పాట్లు చేస్తాం.

–జి.శ్రీనివాస్‌రెడ్డి హెచ్‌ఎం, జెడ్పీహెచ్‌ఎస్ ఉప్పునుంతల

కార్మికులకు న్యాయం చేయాలి


ఐటీడీఏ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న కార్మికులు

మన్ననూర్: గిరిజన ఆశ్రమ, సంక్షేమ వసతి గృహాల్లో రోజువారిగా పనిచేసే వర్కర్లకు శాపంగా మారిన 64 జీఓను రద్దు చేసి న్యాయం చేయాలని సీఐటీయూ జిల్లా నాయకుడు శంకర్ నాయక్ డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసం వర్కర్లు చేస్తున్న నిరవధిక సమ్మె సోమవారం 4వ రోజు కొనసాగింది. ఈ సందర్భంగా వర్కర్లకు మద్దతుగా మన్ననూర్‌లోని అంబేద్కర్ కూడలిలో మానవహారంగా ఏర్పడి నిరసన తెలిపారు. అనంతరం అచ్చంపేట నియోజకవర్గంలోని ఆశ్రమ, సంక్షేమ హాస్టళ్ల వర్కర్లు ఐటీడీఏ పీఓ, డీటీడీఓలకు వినతి పత్రం ఇచ్చేందుకు ఫ్ల కార్డులతో ర్యాలీగా బయలుదేరి ఐటీడీఏ కార్యాలయం వద్దకు చేరుకున్నారు. అధికారులు ఎవరు అందుబాటులో లేరని తెలుసుకున్న వర్కర్లు అధికారులు వచ్చేంత వరకు ఇక్కడే ఉంటామని 4 గంటల పాటూ భీష్మించుకుని కూర్చున్నారు. ఈ సందర్భంగా శంకర్ నాయక్ మాట్లాడుతూ జీఓ నెం: 64ను అమలు చేయడంతో గతంలో నెలకు రూ. 13,500 ఉన్న జీతాన్ని రూ. 11,700 తగ్గించడం దురదృష్టకరమన్నారు. కార్యక్రమంలో కార్మిక సంఘం జిల్లా నాయకుడు మల్లేష్, ఎస్‌ఎఫ్‌ఐ డివిజన్ అధ్యక్షుడు సయ్యద్, పర్వతాలు, సురేంధర్, భరత్, ఓం ప్రకాష్, అనంతరాములు, కొండల్, మల్లయ్య, అంజమ్మ, పద్మ, మల్లమ్మ, చిట్టి, విజయలక్ష్మి, బాలమణి, నీలమ్మ, కళమ్మ, దస్లీ, మణి తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యం

ఉప్పునుంతల: స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేస్తున్నామని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కట్టా సుధాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం బీజేపీ మండల అధ్యక్షుడు తోళ్ల మహేష్ యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ నెల 17న మన ప్రధాని నరేంద్రమోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని అచ్చంపేట పట్టణంలో నిర్వహించ తలపెట్టిన భారీ బైక్ ర్యాలీని విజయవంతం చేయాలని సూచించారు. ఈ ర్యాలీలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి పోతుగంటి భరత్‌ప్రసాద్, మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు పాల్గొంటారని ఆయన తెలిపారు. సమావేశంలో బీజేపీ నాయకులు మండికారి బాలాజీ, కొండల్‌రెడ్డి, శ్రీనివాసులు, సైదులుయాదవ్, శ్రీనునాయక్, రమేష్, సురేందర్‌రెడ్డి, అంజి, చందు పాల్గొన్నారు.



హామీలను అమలు చేయాలని నిరసన


పెంట్లవెల్లిలో ఆందోళన చేస్తున్న నాయకులు

సాక్షి, నెట్‌వర్క్: నాగర్‌కర్నూల్ జిల్లాలోని పలు మండలాల్లో సోమవారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పింఛన్లు పెంచాలని నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. నాగర్‌కర్నూల్, కొల్లాపూర్ తహసీల్దార్ కార్యాలయాల ఎదుట ధర్నా నిర్వహించారు. పెంట్లవెల్లిలో తహసీల్దార్ కార్యాలయాన్ని ముట్టడించారు. ఊర్కొండలో తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. పెద్దకొత్తపల్లి, వెల్దండ తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. కార్యక్రమంలో గూట విజయ్, నాగన్న, మద్దిలేటి, వీరపాగ రాములు, బత్తిని పరమేష్, సంకటి కురుమయ్య,వడ్డెమాన్ రాములు, బత్తిని పరశరాం, శివ, రాజమౌళి, అర్జున్, రాజు, గెల్వయ్య, పెద్దయ్య, పెన్షన్ దారులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక



అచ్చంపేట రూరల్: మండలంలోని కొర్రతండాకు చెందిన బీఆర్‌ఎస్ యువకులు సోమవారం ఎమ్మెల్యే వంశీకృష్ణ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారికి పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. కార్యక్రమంలో నాయకులు మంత్రియానాయక్, గోపాల్‌రెడ్డి, రామనాథం, నాగేందర్ పాల్గొన్నారు.

సమీక్ష సమావేశం

వివిధ శాఖల అధికారులు సమన్వయంతో విధులు నిర్వర్తించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. సోమవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మిషన్ భగీరథ, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో మిషన్‌భగీరథ, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటాం



అచ్చంపేట రూరల్: అచ్చంపేట కార్యకర్తలకు అండగా ఉంటామని, కేసులకు భయపడొద్దని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. సోమవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో అచ్చంపేట బీఆర్‌ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. అచ్చంపేట రాజకీయ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి, అచ్చంపేట ప్రాంత బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

దళితబంధు పంపిణీ చేయాలి

చారకొండ: మండలంలోని రెండో విడత దళితబంధు యూనిట్లను పంపిణీ చేయాలని రెండో విడత ఎంపికైనా లబ్ధిదారులు సోమవారం జిల్లా కేంద్రంలో ప్రజావాణిలో కలెక్టరేట్ ఏఓ చంద్రశేఖర్‌కు వినతి అందించారు. మండలంలోని రెండో విడతకు 279 మంది ఎంపికయ్యారని వివరించారు. వంకేశ్వరం రమేష్, పంజుగుల శంకర్, గణేష్, రాకేష్, శ్రీశైలం ఉన్నారు.

యూరియా కొరత లేకుండా చూస్తాం

తిమ్మాజిపేట: మండలంలో రైతులకు యూరియా కొరత లేకుండా చూస్తామని ఏడీఏ పూర్ణచంద్రారెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో సోమవారం రైతులతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఏఓ కమల్‌కుమార ఎస్‌ఐ హరిప్రసాద్ రెడ్డి, నాయకులు, వెంకట్రామ్‌రెడ్డి, మాల్లయ్యగౌడ్, భాస్కర్‌రెడ్డి, ముబారక్, రైతులు పాల్గొన్నారు.

22 నుంచి ఆర్‌ఎస్‌ఎస్ శిక్షణా తరగతులు

కొల్లాపూర్:పట్టణంలోని బొంగరాల మిట్ట ప్రాంతంలో ఈ నెల 22 నుంచి 29 వరకు ఆర్‌ఎస్‌ఎస్ శిక్షణా తరగతులు నిర్వహించనున్న ట్లు ఆ సంస్థ జిల్లా కార్యవాహ బి.ఆంజనేయు లు పేర్కొన్నారు. 15 సంవత్సరాల పైబడిన వారు శిక్షణకు హాజరుకావాలని కోరారు. స్వయం సేవకులలో ఆత్మవిశ్వాసం, శారీరక, మా నసిక వికాసం, సంఘ శాఖల విస్తరణ అంశాలపై శిక్షణ కొనసాగుతుందని వివరించారు.పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు.

ఉపాధ్యాయులదే బాధ్యత



కందనూలు: విద్యాప్రమాణాలను పెంచాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని డీఈఓ రమేశ్‌కుమార్ అన్నారు. సోమవారం నాగర్‌కర్నూల్ మండలం శ్రీపురం ప్రాథమిక పాఠశాలలో ఆయన ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనం నాణ్యతగా ఉండాలని తెలిపారు.

ఇంజినీర్లకు సన్మానం



కల్వకుర్తిరూరల్: పట్టణంలోని విద్యుత్ కార్యాలయంలో ఇంజినీర్స్ డే సందర్భంగా లయన్స్ క్లబ్ కల్వకుర్తి ఆధ్వర్యంలో పలువురు ఇంజినీర్లను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం విద్యుత్ డీఈ శ్రీధర్ శెట్టి, ఏడీఈ శంకరయ్య, ఏ ఈలు శ్రీనివాస్, మేఘనాథ్, జానకిరామ్, వెంకటేష్, వసంత, అంకిత, రమణి తదితరులను క్లబ్ కల్వకుర్తి అధ్యక్షుడు చిగుల్లపల్లి శ్రీధర్ ఆధ్వర్యంలో సత్కరించారు. కల్మచర్ల గోపాల్, మెంబర్షిప్ కమిటీ చైర్మన్ గుబ్బ కిషన్, పోల రాజేందర్, జూలూరు సత్యం, పూరి రమేష్ పాల్గొన్నారు.

సంక్షిప్తంగా..

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం

వెల్దండ: మండల కేంద్రంలోని ఎమ్మార్సీలో సీ ఆర్‌పీగా విధులు నిర్వర్తిస్తున్న చంద్రశేఖర్‌కు సోమవా రం మండల ఉపాధ్యాయులు రూ.65 వేలు విరాళంగా అందజేశారు. ఇటీవల సీఆర్‌పీ అమ్మమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. దీంతో ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నాడు. విషయం తెలుసుకున్న పలు పాఠశాలల ఉపాధ్యాయులు డబ్బులు చందా వేసుకొని సీఆర్‌పీకి నగదు అందజేశారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

కందనూలు: జిల్లా కేంద్రంలోని రాధాకృష్ణ భవనంలో సుశీల నేత్రాలయ కంటి ఆస్పత్రి హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రాంచంద్రారెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 17న ఉదయం 10:00 గంటల నుంచి మధ్యాహ్నం 3.00 గంటల వరకు శిబిరం కొనసాగుతుందని పేర్కొన్నారు.

సీజనల్ వ్యాధులపై ప్రత్యేక శ్రద్ధ

బల్మూర్: సీజనల్ వ్యాధులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటునట్లు డిప్యూటీ డీఎంహెచ్‌ఓ తారాసింగ్ అన్నారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం సీజనల్ వ్యాధులపై సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. డాక్టర్ కల్పనా, ఫార్మసీ ఆఫీసర్ శ్రీనివాసులు, సూపర్‌వైజర్లు, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.

విధుల్లో నిర్లక్ష్యం వద్దు

కోడేరు: విధుల్లో నిర్లక్ష్యం వహించొద్దని డాక్టర్ అనిల్‌కుమార్, టీబీ సూపర్‌వైజర్ ముక్తార్ అహ్మద్ సూచించారు. సోమవారం మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో ఆశ, ఏఎన్‌ఎం కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సీహెచ్‌ఓ సుదర్శన్, దిలీప్‌కుమార్, ల్యాబ్ టెక్నిషియన్ నారాయణ, శిరీష, శ్రీనివాసులు, రఘు, నరేష్ పాల్గొన్నారు.

మానవ అక్రమ రవాణా అరికడదాం

కందనూలు: మానవ అక్రమ రవాణా అరికడదామని ఇన్‌చార్జ్ ఏఎంఓ కిరణ్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ, రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణా మండలి సంస్థ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చారు. సఖి, భరోసా, చైల్డ్ లైన్, పోలీస్ టోల్ ఫ్రీ నంబర్స్ 1098, 100, 181, 1930, 181 ల గురించి అవగాహన కల్పించారు. ప్రజ్వల సంస్థ అసిస్టెంట్ కో–ఆర్డినేటర్ మిథాలీ రాజ్, నిర్వాహకులు శ్రీలత, చెన్న కేశ్వరి, జిల్లాలోని ఉపాధ్యాయులు సురేందర్, పాల్గొన్నారు.

చరిత్రను వక్రీకరించొద్దు

కల్వకుర్తి రూరల్: తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను బీజేపీ వక్రీకరించేందుకు కుట్ర పన్నుతోందని సీపీఐ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పరశురాములు అన్నారు. సోమవారం మండలంలోని పాలమూరు చౌరస్తాలో తెలంగాణ రైతాంగా సాయుధ పోరాట వారోత్సవాలు నిర్వహించారు. దాసు, రాజు, బాలయ్య, శ్రీరాములు, పరశురాములు, శివ పాల్గొన్నారు.

రైతులను ఆదుకోవాలి

తాడూరు: పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని డీహెచ్‌పీఎస్ నాయకులు భరత్ అన్నారు. సోమవారం మండలంలోని యాదిరెడ్డిపల్లి, ఇంద్రకల్, ఐతోల్, అంతారం గ్రామాలలో పర్యటించి పంట నష్టపోయిన రైతుల పొలాలను పరిశీలించారు. బంగారయ్య, నర్సింహ, శ్రీశైలం, జగన్, చిన్నరాములు, లక్ష్మయ్య పాల్గొన్నారు.

కందనూలు: రైతులకు నష్టపరిహారం చెల్లించాలని భారతీయ కిసాన్ సంఘ్ మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా హార్టికల్చర్ అధికారికి వినతిపత్రం అందించారు. బీకేఎస్ మండల అధ్యక్షుడు బాలస్వామి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ నాయకుల ఆందోళన

పెద్దకొత్తపల్లి: ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో జరిగిన అవకతవకలపై విచారణ చేపట్టాలని సోమవారం సీపీఐ ఆధ్వర్యంలో ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు. జిల్లా కార్యదర్శి ఎండీ ఫయాజ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నర్సింహ్మా, యేసయ్య, బాలనర్సింహ, విజయుడు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా హిందీ దినోత్సవం

తిమ్మాజిపేట: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం హిందీ దినోత్సవం నిర్వహించారు. ఎంఈఓ సత్యనారాయణ శెట్టి హిందీ భాషపై అవగాహన కల్పించారు. ఉపాధ్యాయులు సింహయ్య, నవీన్, విద్యార్థులు పాల్గొన్నారు.

అసత్య ప్రచారం సరికాదు

తిమ్మాజిపేట: యూరియా కొరతపై బీఆర్‌ఎస్ నాయకులు అసత్య ప్రచారాలు మానుకోవాలని సోమవారం రాష్ట్ర టెలికాం బోర్డు మెంబరు శ్రీనివాస బహదూర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లయ్యగౌడ్, పార్టీ మండల అధ్యక్షుడు వెంకట్రామ్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. రైతులు ఎవరు ఆందోళన చెందవద్దని విజ్ఞప్తి చేశారు. సీనియర్ నాయకులు భాస్కర్‌రెడ్డి, ముబారక్, మాధవులు పాల్గొన్నారు.

క్షేత్రస్థాయిలో పంటల పరిశీలన

కొల్లాపూర్ రూరల్: మండలంలోని ముక్కిడిగుండం, గేమ్యానాయక్ తండాలో ఏఓ చిన్న ఉస్సేన్ సోమవారం క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలించారు. కార్యక్రమంలో ఏఈఓలు, రైతులు పాల్గొన్నారు.

ఆరుగురిపై కేసు నమోదు

మన్ననూర్: ఉమ్మడి అమ్రాబాద్ మండలంలోని పలు గ్రామాల్లో ఎక్సైజ్ అధికారులు సిబ్బంది దాడులు చేసి ఆరుగురిపై కేసు నమోదు చేసినట్లు ఆ శాఖ ఎస్‌ఐ సతీష్ తెలిపారు. మన్ననూర్, చెన్నంపల్లి, చిట్లంగుంట గ్రామాలలో సారా తయారుదారులు, విక్రయించే వారి ఇళ్లపై దాడులు చేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

పారిశుద్ధ్యంపై దృష్టి

చారకొండ: పారిశుద్ధ్యంపై దృష్టిసారించిన ట్లు ఎంపీడీఓ శంకర్ నాయక్ అన్నారు. సో మవారం మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామసభ ని ర్వహించారు. ఎస్‌ఐ శంషోద్దీన్, కార్యదర్శి గణేష్, పార్టీల నాయకులు, గ్రామస్తులు ఉన్నారు.

సమయపాలన పాటించాలి

లింగాల: ఉపాధ్యాయులు సమయ పాలన పాటించాలని ఎంఈఓ బషీర్ అహ్మద్ పేర్కొన్నారు. మండలంలోని దారారం, రాయవరం పాఠశాలలను సోమవారం ఎంఈఓ సందర్శించారు. ఎస్‌ఆర్‌ఎస్, పీటీఎం రికార్డులను, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదు

కల్వకుర్తి రూరల్: విద్యార్థుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తామని పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంతోష్ అన్నారు. సోమవారం పట్టణంలోని న్యూ ఎరా కళాశాల, అంబేద్కర్ పారామెడికల్ కళాశాలలో విద్యార్థులతో సభ్యత్వ నమోదు చేయించారు. కార్తీక్, అనిల్, అరవింద్ పాల్గొన్నారు.

కలెక్టర్‌కు వినతి

కందనూలు: టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని తపస్ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ బదావత్ సంతోష్‌కు వినతిపత్రం ఇచ్చారు. తపస్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ నాగరాజు, నాయకులు అరవింద్ కుమార్, విజయ రెడ్డి, కట్ట శ్రీనివాస్ రెడ్డి, రాంగోపాల్ గౌడ్, రమేష్, లక్ష్మణ్, సతీశ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

తీగజాతి కూరగాయలతో లాభదాయకం

తెలకపల్లి: తీగజాతి కురగాయలు రైతులకు ఎంతో లాభదాయకమని ఉద్యాన వన శాఖ అధికారులు కన్నా జగన్ అన్నారు. సోమవారం మండలంలోని పెద్దపల్లిలో శాశ్వత పందిళ్లపై తీగజాతి కూరగాయల సాగుపై అవగాహన కల్పించారు. విస్తరణ అధికారి దేవెందర్, రైతులు పాల్గొన్నారు.

జిల్లా అధ్యక్షుడిగా వెంకటేష్

అచ్చంపేట రూరల్: యువసేన జిల్లా అధ్యక్షుడిగా వెంకటేష్‌ను నియమించారు. ఈమేరకు సోమవారం హైదరాబాద్‌లో శివసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు సింకారు శివాజీ నియామకపత్రం అందజేశారు.

బాలల హక్కులపై అవగాహన

తెలకపల్లి: మండలంలోని పెద్దపల్లి ఉన్నత పాఠశాలలో సోమవారం జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన న్యాయ విజ్ఞాన సదస్సు ఏసీపీ శ్రీరాం అర్యా, న్యాయవాది చిలక లక్ష్మయ్య బాలల హక్కులపై అవగాహన కల్పించారు. హెచ్‌ఎం శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

జీఓ రద్దు చేయాలి

పెంట్లవెల్లి: జీఓ నంబర్ 51ని రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు కోరారు. సోమవారం మండల కేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ ఆవరణలో నిర్వహించిన కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నాయకులు వర్ధం పర్వతాలు, చిట్టెమ్మ, హనుమంతు, రాజుగోపాల్, లక్ష్మీ, కృష్ణయ్య, చెన్నమ్మ, ఈశ్వరయ్య,దేవరాజులు పాల్గొన్నారు.

బీజేపీలో చేరిక

పెద్దకొత్తపల్లి: మరికల్ గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ బొల్లి జగన్, సురేష్, శివుడు, ఏసురత్నంతో పాటు మరికొంత మంది కాంగ్రెస్ కార్యకర్తలు కొల్లాపూర్ బీజేపీ ఇన్‌చార్జ్ ఎల్లెని సుధాకర్‌రావు సమక్షంలో సోమవారం బీజేపీలో చేరారు. పరశరాముడు, శేఖర్‌గౌడు,మహేష్ పాల్గొన్నారు.

డీఈకి వినతి

కల్వకుర్తి రూరల్: చారకొండ మండలం జూపల్లి గ్రామంలోని విద్యుత్ సబ్ స్టేషన్ స్థలాన్ని కాపాడాలని విద్యుత్ డీఈ శ్రీధర్ శెట్టికి సోమవారం పట్టణంలో గాంధీజీ పరంజ్యోతి వినతిపత్రం అందజేశారు.

ముందస్తు అరెస్టు

తాడూరు: అంగన్‌వాడీ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ హైదరాబాద్‌లో నిర్వహించే ధర్నాకు వెళ్తున్న ఏఐటీయూసీ నాయకులను సోమవారం ముందస్తుగా పోలీసులు అరెస్టు చేశారు. అరెస్టయిన వారిలో శివశంకర్, సత్యం తదితరులు ఉన్నారు.

చెత్త సేకరణకు ఆర్థికసాయం

తిమ్మాజిపేట: మండలంలోని గొరిటలో చెత్త సేకరణ కోసం గ్రామానికి చెందిన శ్యామ్ ప్రసాదరెడ్డి రూ.10వేల నగదును పంచాయతీ కార్యదర్శికి అందజేశాడు.